# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 257 | హైదరాబాద్ | సోమవారం | 03- 02 -2025 | పేజీలు - 6 | వెల.4/-


## లక్ష డప్పులు వేల గొంతుల

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్ లక్షల డప్పులు వేల గొంతుల సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేద్దాం.
- తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేయాలి.
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిషన్ల పేరుతో కాలయాపన చేయడం మానుకోవాలి.
- అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో డప్పులతో కదలాలి.
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ.

**పెద్దేముల్ ఫిబ్రవరి 2(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు లక్ష డబ్బులు, వేల గొంతుల వాల్ పోస్టర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్, ప్రధాన స్వామిదాస్ ఇరువురు మాట్లాడుతూ..ఆగస్టు 1న భారత అత్యున్నత న్యాయస్థానం ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై సానుకూల తీర్పునిచ్చి.ఆయా రాష్ట్రాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసుకోవచ్చని వర్గీకరణ న్యాయబద్ధమని తెలిపింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




అసెంబ్లీ సాక్షిగా న్యాయస్థానం తీర్పును స్వాగతించి వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపడతామని హామీ ఇచ్చి, సుమారు నాలుగు నెలలు గడుస్తున్నా, ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో.. మాదిగలకు రావలసి ఉన్నవి చదువుల అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు సంక్షేమ రాజకీయ అవకాశాలు కోల్పోతున్నరు. కాబట్టి తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.వర్గీకరణ పై కాలయాపన, నిర్లక్ష్యం చేయకుండా వర్గీకరణను అమలు చేయాలని ఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా మాదిగల అస్తిత్వమైన లక్షలాది డప్పులు వేల గొంతుల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడానికి నిన్న పెద్దేముల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద లక్షల డప్పులు, వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన వాల్ పోస్టర్,కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పెద్దేముల్ మండల వ్యాప్తంగా ఉన్న మాదిగ మరియు మాదిగ ఉప కులాల ప్రజలు... సంకన డప్పుతో హైదరాబాద్ పయనం కావాలని మన ఆకాంక్షను నెరవేర్చుకోవాలని కోరారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగితేనే మనకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతాయని, అందరూ వ్యక్తిగతంగా హైదరాబాద్ మహాసభకు హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, కోళ్ల పెంటప్ప, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్ మాదిగ, జిల్లా కార్యదర్శి హరి సుదన్ మాదిగ,మండల ఉప అధ్యక్షుడు కోడి కృష్ణ మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల ఇంచార్జి బాలు మాదిగ, గోపాల్ మాదిగ, రాజు మాదిగ, శ్రీనివాస్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, వెంకట్, రవి, లక్ష్మప్ప, వెంకటయ్య మాదిగ, ప్రసాద్ దాసరి,సీను మాదిగ, వెంకట్,రత్నాప్ప, సాంసన్, దేవదాస్, గౌరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బీజేపీ అభ్యర్థుల తరపున చంద్రబాబు ఎన్నికల ప్రచారం...

- ఆప్ పై ఘాటు విమర్శలు
- ఫిబ్రవరి 5న ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు
- హోరాహోరీగా ప్రచారం
- తెలుగు వారు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చంద్రబాబు ప్రచారం

2 లో



## స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

- మంత్రి పొంగులేటి



**వైరా ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):**

ఈనెల 15న స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార ప్రసారాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా మండలం విప్పలమడకలో ఆది వారం రాత్రి ఇటీవల మృతి చెందిన మేడా రాణి కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. మేడా రాణి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొంతమంది కాంగ్రెస్ నాయ కులు సాదాబైనామా, ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు మిగతా 2లో...

## కుల గణనపై మంత్రివర్గానికి

# అందిన సర్వే నివేదిక



**హైదరాబాద్ ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రభుత్వం గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో నిర్వహించిన కుల గణన నివేదికను ప్లానింగ్ కమిషన్ అధికారులు కేబినెట్ సబ్ కమిటీకి అందజేశారు. రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా కేబినెట్ సబ్ కమిటీకి కుల గణనకు సంబంధించిన రిపోర్టును సచివాలయంలో జరిగిన సమావేశంలో కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కులగణన సర్వే మిగతా 2లో...


## మోస్ట్ వాంటెడ్ క్రిమినల్

## బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి...

- యూట్యూబ్ వీడియోలే గురువులు!
- గతరాత్రి ప్రిజమ్ పబ్ వద్ద కాల్పులు
- ఘరానా నేరగాడు బత్తుల ప్రభాకర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వివరాలు తెలిపిన డీసీపీ వినీత్

2 లో





## జె పి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

- ప్రారంభోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

2 లో



## ఎమ్మార్పీఎస్ ఫత్తేపూర్ గ్రామ కమిటీ ఎన్నిక

- కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు

**శంకర్ పల్లి ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ఫత్తేపూర్ వార్డులో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పీఎస్ రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్‌పాల్గొని మాట్లాడుతూ లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని కోరారు. మిగతా 2లో...


## భారత విశ్వ విజేతగా మహిళ భారత జట్టు!



**హైదరాబాద్,ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):**

భారత్ విశ్వ విజేతగా అవతరించింది. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసి విశ్వ విజేతగా ఆవిర్భవించింది. తద్వారా వరుసగా రెండవ %U%-19 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఈ మిగతా 2లో..

# నల్గొండ జిల్లాలో రాచాల సుడిగాలి పర్యటన



**వనపర్తి,ఫిబ్రవరి 02 (ప్రజాక్షేత్రం):**

బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదివారం నల్గొండ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం దేవరకొండ పట్టణానికి చేరుకున్న రాచాలకు బీసీ పొలిటికల్ జెఎసి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ జిల్లా నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. దేవర కొండ నియోజకవర్గ కేంద్రంలో బీసీ పొలిటికల్ యువజన జెఎసి రాష్ట్ర కమిటీ రూపొందించిన క్యాలండర్ ను ఆవిష్కరించారు. మధ్యాహ్నం దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలకు అధ్యక్షులను నియమించి బీసీ పొలిటికల్ జెఎసి యువజన విభాగం దేవరకొండ, చింతపల్లి, కొండమల్లేపల్లి, చందంపేట , నేరేడుగొమ్ము, డిండి, పి ఎ పల్లి మండల కమిటీలు వేసి అధ్యక్ష, కార్యదర్శులకు నియామక పత్రాలు అందజేశారు. అలాగే దేవరకొండ నియోజకవర్గంతో పాటు డిండి, చందంపేట మండల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపి కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చింతపల్లి సతీష్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**నూతన కార్యవర్గ సభ్యులు వీరే..!**

తోటపల్లి మల్లేష్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు, చిక్కొండ సాయిరాం కురుమ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు, మట్టపల్లి అనిల్ గౌడ్ దేవరకొండ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్,బెజవాడ అనిల్ నాగార్జున సాగర్ నియోజవర్గం అధ్యక్షులు పోతురాజ్ ధనరాజ్ యాదవ్ దేవరకొండ మండల అధ్యక్షులు,హనుమంతు మధు దేవరకొండ మండల ప్రధాన కార్యదర్శి,గజ్జ నాగరాజా గౌడ్ చింతపల్లి మండల అధ్యక్షులు, కలగొని రమేష్ గౌడ్ కొండ మల్లేపల్లి మండల అధ్యక్షులు, కొప్పోల్ శివ కొండ మల్లేపల్లి ప్రధాన కార్యదర్శి, పగిళ్ళ శివ ప్రసాద్ చందంపేట మండల అధ్యక్షులు, నారమోని హరిష్ యాదవ్ నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు,వరికుప్పల అంజనేయులు నేరేడుగొమ్ము మండల ప్రధాన కార్యదర్శి, బల్మూరి సాయిబాబా ముదిరాజ్ డిండి మండల అధ్యక్షులు, ఎల్లికంటి రాజు డిండి మండల ప్రధాన కార్యదర్శి, కుంభం సిద్ధు డిండి మండల కార్యదర్శి, ఆకన బోయిన రవియాదవ్ పిఎ పల్లి మండల అధ్యక్షులు, బొల్లు సతీష్ యాదవ్ పిఎ పల్లి మండల ప్రధాన కార్యదర్శి, గుండాల అంజి యాదవ్ దేవరకొండ పట్టణ అధ్యక్షులు,సురకారపు సత్యం గౌడ్ విద్యార్ధి జెఎసి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు, తోటపల్లి మధు విద్యార్ధి జెఎసి డిండి మండల అధ్యక్షులు వచ్చిపాల మహేష్ విద్యార్ధి జెఎసి చందంపేట మండల అధ్యక్షులు గా వారిని నియమించి నియామక పత్రాలు అందజేశారు.

## ఢిల్లీలో బీజేపీ అభ్యర్థుల తరఫున
# చంద్రబాబు ఎన్నికల ప్రచారం...

**ఢిల్లీ ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ చేరుకున్నారు. చంద్రబాబు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఆయన బీజేపీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎయిర్ పోర్టులో ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఢిల్లీలోని తన అధికారిక నివాసం 1 జన్ పథ్ కు వెళ్లిన చంద్రబాబు... అక్కడ్నించి ఎన్నికల ప్రచారానికి తరలి వెళ్లారు. ఢిల్లీలో తెలుగువారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో చంద్రబాబు ఎన్నికల ప్రచారం సాగుతోంది. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని చంద్రబాబు తెలుగువారికి పిలుపు ఇచ్చారు. ఆయన తన సభల్లో తెలుగులోనే ప్రసంగించారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో ఆయన అధికారిక ఆప్ ను టార్గెట్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఆప్ విఫలమైందని, అదే సమయంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రం ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటోందని అన్నారు. తాగునీరు అందించడంలో ఆప్ విఫలమైందని, ప్రధాని మోదీ అమృత్ పథకం కింద స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారని వివరించారు. కేంద్రం నిధులు ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేని దద్దమ్మ ప్రభుత్వం ఆప్ ప్రభుత్వం అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ దుర్గంధభరితంగా ఉందని దీనికి కారణం ఎవరని ప్రశ్నించారు. యమునా నది ప్రక్షాళన చేస్తామని 10 ఏళ్లుగా చెబుతున్నారు... కానీ యమునా నది ప్రక్షాళన జరగాలంటే అది మోదీకే సాధ్యమని చంద్రబాబు పేర్కొన్నారు. ఢిల్లీలో కాలుష్యం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, ఈ సభకు వచ్చిన వాళ్లు కూడా కాలుష్యం దెబ్బకు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. “మనకు కావాల్సింది ఆయారాంలు గయారాంలు కాదు... ప్యాలెస్ లు కట్టుకునే వాళ్లు కాదు... ప్రజల కోసం పాటుపడే వాళ్లు కావాలి... అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలి... కమలం గుర్తుకు ఓటేయాలి... ఇక్కడ పోటీ చేస్తున్న సంజయ్ గోయల్ ను గెలిపించాలి... 1995లో హైదరాబాద్ ఎలా ఉందో ప్రస్తుతం ఢిల్లీ అలా ఉంది. ఇక్కడ గాలి కాలుష్యమే కాదు రాజకీయ కాలుష్యం కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో మా కూటమిని నమ్మి ప్రజలు ఓట్లేశారు... వైసీపీని ఇంటికి పంపించారు... డబుల్ ఇంజిన్ సర్కారుకే ప్రజలు ఓట్లేశారు... ఆరు నెలల్లోనే లక్షల కోట్ల అభివృద్ధికి బాటలు వేశాం... ఇక్కడ ఢిల్లీలో ఆప్ ఇంజిన్ సర్కారు కావాలా, మీకు డబుల్ ఇంజిన్ సర్కారు కావాలా?” అని చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## కుల గణనపై మంత్రివర్గానికి
# అందిన సర్వే నివేదిక

మెదటిపేజీ తరువాయి

76 ప్రశ్నలతో ప్రజల ఆర్థిక స్థితిగతులతో పాటు అన్ని రకాల వివరాలను సేకరించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ సర్వేలో మొత్తం 96.9 శాతం కుటుంబాలను అధికారులు సర్వే చేశారు. ఈ సర్వేలో తెలంగాణలో మొత్తం 3 కోట్ల 54 లక్షల మంది తమ వివరాలను నమోదు చేసుకున్నారు. కాని, 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదని కమిషన్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉండగా, సబ్-కమిటీలో చర్చించిన తర్వాత ఈ కుల గణన నివేదికను మంత్రివర్గం ఆమోదిస్తుంది. తరువాత, ఈ నివేదికను తయారుచేసి ఈ నెల 5న జరిగే మంత్రివర్గ సమావేశంలో ప్రవేశపెడతారు. అక్కడ ఆమోదం పొందిన తర్వాత, అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, ఈ కుల గణన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టనుంది. తరువాత, కుల గణనపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ నిర్వహించిన తర్వాత అసెంబ్లీ దానిని ఆమోదిస్తుంది. కాగా, తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటి సర్వే చేసి ప్రజల సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, కుల సర్వే కోసం ఉత్తర్వులు ఇచ్చింది. ప్లానింగ్ డిపార్ట్మెంట్ ద్వారా కులగణన సర్వే చేయించి విజయవంతంగా పూర్తి చేసి నివేదికను సిద్ధం చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల దిశగా కులగణన సర్వే నివేదిక ఆమోదంతో ముందడుగు వేయనుంది. కాగా, ఈ నివేదిక త్వరలో జరగనున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్తోంది.

# మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి...

**హైదరాబాద్ ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):**

పోలీసులు గత రాత్రి గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ వద్ద ఘరానా నేరస్తుడు బత్తుల ప్రభాకర్ ను అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. పబ్ వద్దకు ప్రభాకర్ వచ్చాడన్న సమాచారంతో అక్కడికి వెళ్లిన పోలీసులపై... ప్రభాకర్ రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. అనంతరం అతడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడి నుంచి రెండు తుపాకులు, 23 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన డీసీపీ వినీత్ మీడియాకు వివరాలు తెలిపారు. బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి చిత్తూరు జిల్లాకు చెందినవాడు అని వెల్లడించారు. అతడిపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 80 వరకు కేసులు ఉన్నా యని... పలు కేసుల్లో అతడు మోస్ట్ వాంటెడ్ గా ఉన్నాడని తెలి పారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లోనూ అతడు నేరాలకు పాల్పడిన చరిత్ర ఉందని డీసీపీ వివరించారు. పోలీసులకు దొరక్కుండా తప్పించుకోవడం ఎలా అనేది యూట్యూబ్ వీడియోలు చేసి నేర్చుకునేవాడని తెలిపారు. “ఇప్పటిదాకా బత్తుల ప్రభాకర్ 66 కేసుల్లో అరెస్ట్ అయ్యాడు. 2022లో అనకాపల్లి కోర్టుకు తీసుకెళుతున్న సమయంలో తప్పించుకుని పారిపోయాడు. అప్పటినుంచి అతడు దొరకలేదు. గతరాత్రి గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ వద్ద అతడ్ని పట్టుకున్నాం. ఈ క్రమంలో ఓ కానిస్టేబుల్ పై కాల్పులు జరపడంతో, ఆ కానిస్టేబుల్ కాలికి గాయమైంది” అని డీసీపీ చెప్పారు. ప్రభాకర్ ను అదుపులోకి తీసుకుని విచారించామని, అతడిచ్చిన సమాచారంతో అతడి నివాసంలో సోదాలు జరిపి 428 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గతంలో జైల్లో ఉన్న సమయంలో తనతో గొడవపడిన తోటి ఖైదీని చంపడానికి బత్తుల ప్రభాకర్ బీహార్ లో తుపాకీ కొనుగోలు చేశాడని డీసీపీ వినీత్ వెల్లడించారు. ఇక, నివాస గృహాల్లో దొంగతనాలు చేయడం వల్ల దొరికిపోయే అవకాశం ఉంటుందని భావించేవాడ ని... అందుకే ఊరి బయట ఉండే విద్యాసంస్థల్లో ఎక్కువగా చోరీలకు పాల్పడేవాడని వివరించారు. అతడు 2013 నుంచి నేరాల బాటపట్టాడని, చోరీకి వచ్చే ముందు తప్పనిసరిగా రెక్కీ చేసేవాడని తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఫత్తేపూర్ గ్రామ కమిటీ ఎన్నిక

మెదటిపేజీ తరువాయి

నూతన అధ్యక్షులుగా కాన్నపూరం శేఖర్, ఉపాధ్యక్షులుగా చన్నగల్ల శ్రీకాంత్, కాడిగల్ల హన్మంత్,ప్రధాన కార్యదర్శి నందు, అధికార ప్రతినిధి హరీష్, వినోద్,ప్రచార కార్యదర్శి మునుగల్ల ప్రవీణ్, బాలకృష్ణ, సినియార్ నాయకులు నర్సింలు, జంగయ్య, లక్ష్మీనారాయణ, విజయ్, హరిక్రిష్ణ, శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రవీణ్, గిరిబాబు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ నివాసంలో
# ముదునూరి

- జనసేన కార్యకర్తల దాడిని ఖండించిన ముదునూరి మురళీ కృష్ణం రాజు



**కిర్లంపూడి,ఫిబ్రవరి 02 (ప్రజాక్షేత్రం):**

కిర్లంపూడి ముద్రగడ పద్మనాభం నివాసంలో పార్కింగ్ చేసినటువంటి కారు ను జనసేన కార్యకర్త ట్రాక్టర్ తో వచ్చి కారు ను ధ్వంసం చేయడం హేయమైన పద్ధతి అని మురళి కృష్ణంరాజు మాట్లాడారు ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడం చేతగాక రెడ్ బుక్ పాలన కొన సాగే విధంగా కార్యకర్తను ప్రోత్సహించడం సబబు కాదని నియోజ కవర్గం లో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఏ గ్రామంలోకి వెళ్లిన ప్రజలు చూపిస్తున్న ఆదరణను చూసి ఇటువంటి దాడులు చేసి నాయకులను భయపెట్టడం కూటమి ప్రభుత్వానికి తగదనిదాడి చేసిన వ్యక్తిని అదుపు లోకి తీసుకుని విచారణ జరిపి ఈ దాడికి సంబంధించిన మిగతా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్


మెదటిపేజీ తరువాయి

అలాగే ఖరీఫ్లో మిగిలిపోయిన తమ ధాన్యాన్ని కొనుగోలు చేయించాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్లా ఖాన్ తో మంత్రి పొంగులేటి ఫోన్ చేసి ఖరీఫ్లో మిగిలిపోయిన రైతులు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. అదే సమయంలో పుణ్యపురం గ్రామానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ నాయకులు పెండింగ్లో ఉన్న సాదాబైనామా గురించి ప్రస్తావించి పరిష్కరించాలని కోరారు. వెంటనే మంత్రి స్పందించి సాదాబైనామా పరిష్కారానికి కేవలం ఒక్క నెల గడువు మాత్రమే ఇస్తామని అది కూడా ఈనెల 15న స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని, ఎన్నికల ప్రక్రియ ముగిశాక భూభారతిలో ఒక నెలలో సాదాబైనామాల పరిష్కారానికి అవకాశం ఇస్తామని, ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. అలాగే రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన వారికి ఇప్పుడు కేటాయించబోమని, పేదలకు మాత్రమే మొదటి ప్రాధాన్యతనిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, నాయకులు పణితి సైదులు, గుమ్మా రోశయ్య, మిట్టపల్లి నాగి, బాణోతు విజయ బాయి, నంబూరి కనకదుర్గ పాల్గొన్నారు.

## జె పి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన
# తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


**కొండాపూర్,ఫిబ్రవరి 02 (ప్రజాక్షేత్రం):**

కొండాపూర్ మండల కేంద్రంలోని సి కోనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జె పి ఎల్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొదటగా దేవుని పూజలు నిర్వహించి అక్షింతలు వేసి ఫంక్షన్ హాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాపూర్ మండలంలో ఇటు రంగారెడ్డి మరియు వికారాబాద్ శివారులలో ఈ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈవెంట్లు గానీ ఫంక్షన్స్ గాని పెళ్లిళ్లు గాని చేసుకోవచ్చని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కూడా హాజరై జేపి ఎల్ఆర్ ఫంక్షన్ హాల్ ఓనర్ జోగిపేట రాములకు శుభాకాంక్షలు తెలియజేసి ప్రతి ఒక్కరికి తమ ఫంక్షన్ ద్వారా మంచి సేవలు అందించి ధనికులు పేద అని చూడకుండా అతి తక్కువ ధరలో అందరికీ సేవలు అందించి ఈవెంట్లు గాని ఫంక్షన్ హాల్స్ గాని మంచి మంచి ప్రోగ్రామ్స్ గాని ఈ ఫంక్షన్ నిర్వహించి ఫంక్షన్ మరింత అభివృద్ధి చెంది వికారాబాద్ రంగారెడ్డి సంగారెడ్డి శివారులలో అన్నిటికీ అందుబాటులో ఉన్నటువంటి ఫంక్షన్



హాల్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి,సంగారెడ్డి జిల్లా నాయకులు జయపాల్ రెడ్డి, కొండాపూర్ మండల అధ్యక్షుడు విటల్ ,ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, సైదాపూర్ మాజీ సర్పంచ్ రామా గౌడ్ కాసాల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేష్,కాంగ్రెస్ పార్టీ గొల్లపల్లి పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,యువ నాయకులు అనిల్,బిజెపి పార్టీ యువ నాయకుడు నరేన్ దేశ్పాండే,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల వెయ్యి గొంతుల
# వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**నవాబ్ పేట ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమంలో భాగంగా నవాబుపేట్ మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వికారాబాద్ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు గుట్టకింది రవి కుమార్ మాదిగ మండల సీనియర్ నాయకులు శేఖర్ మాదిగ రాంచేద్రియ్య అంజయ్య మాదిగ జాన్ మాదిగ చెంద్రం మాదిగ బద్రి మాదిగ చెంద్రం మాదిగ చెంద్రయ్య మాదిగ నగేష్ మాదిగ మండల ఇంచార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న ప్రతి మాదిగ బిడ్డ సంకకు డప్పు వేసుకొని రావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామల అధ్యక్షులు పరమేష్ మాదిగ రాజేందర్ మాదిగ శ్రీనివాస్ మాదిగ యాదగిరి మాదిగ అనిల్ మాదిగ రాములు మాదిగ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొని విజవంతం చేశారు.

## భారత విశ్వ విజేతగా
# మహిళ భారత జట్టు!

మెదటిపేజీ తరువాయి

మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 83 పరుగులకే కుప్పకూలిం ది. ఈ లక్ష్యాన్ని టీమిండి యా 11.2 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది...ఈ మ్యాచ్ లో తెలంగాణ అమ్మాయి ఓపెనర్ గొంగడి త్రిష ఆల్ రౌండ్ ప్రతిభ చాటింది. మొదట బౌలింగ్‌లో మూడు వికెట్ల పడగొట్టిన ఈ తెలుగు తేజం ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ సత్తా చాటింది. 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచి భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. .ప్రపంచకప్ విజయం తో టీమ్ ఇండియా కొత్త సంవత్సరాన్ని అద్భుతంగా ప్రారంభించింది. వరు సగా రెండో ప్రపంచకప్ విజయం తర్వాత అండర్-19 మహి ళల టీమ్ ఇండియాకు సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. 2023లో షఫాలీ వర్మ నాయకత్వంలో టీమ్ ఇండియా మొదటి అండర్ 19 మహిళల %T%20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఇప్పుడు మరో సారి ప్రపంచకప్ ట్రోఫీ ని గెల్చుకుని భారత అమ్మాయిలు చరిత్ర సృష్టించారు.

# కార్పొరేట్ శక్తులకు అనుకూల బడ్జెట్

- ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి,ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశ ప్రవేశపెట్టిన రూ.50,65,345 కోట్ల బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉంది అని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు, ప్రజాసంఘాల,ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాల ధ్వంసం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్ లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య,వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వ లేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపారని విమర్శించారు. ప్రధానమంత్రి ఆవాజ్



యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయిం చలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి తగినన్ని నిధులు కూడా లేవని విమర్శించారు నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఆయన ఆరోపించారు కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పించడం సామాన్యులకు మొండి చేయించడం మోదీ లక్ష్యమని అన్నారు ఇప్పటికైనా ఈ బడ్జెట్‌ని మార్చి సవర్ణ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కోరే లలిత, సిఐటియు మండల నాయకులు పల్లేటి హరికృష్ణ, ఎదుళ్ళ సునీత,%G%. సంజీవ,%k%.లక్ష్మయ్య, %B%. బిక్షమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రహస్య సమావేశంలో పాల్గొనలేదు

- టీవీ9 కథనంపై ఖండించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి,ఫిబ్రవరి 02 (ప్రజాక్షేత్రం):**

పదిమంది ఎమ్మెల్యేలు రహస్య సమావేశం అయ్యారని అందులో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కూడా పాల్గొన్నాడంటూ టీవీ9 న్యూస్ ఛానల్‌లో వార్తా ప్రసారం పై ఎమ్మెల్యే మేఘారెడ్డి తీవ్రంగా ఖండించారు. మీడియా అంటే తనకు ఎంతో గౌరవం ఉందని నిరాధార అవాస్తవాలతో న్యూస్ ప్రసారం చేసి నియో జకవర్గ ప్రజలతోపాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని గందరగోళంలోకి నెట్టేందుకు ప్రయత్నం చేసే వారిపై నమ్మకం సన్నగిల్లుతోందని అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ సృష్టించిన ఒక ఫేక్ వార్తను టీవీ9 నిజా నిజాలు తెలుసుకోకుండా ప్రచారం చేసి తమ రాజకీయ భవితవ్యాన్ని అభాసుపాలు చేసే ప్రయత్నం సరికాదన్నారు. తాను ఎలాంటి రహస్య సమావేశంలో పాల్గొనలేదని అయినప్పటికీ తాను కూడా సమావేశంలో పాల్గొన్నట్లు పదేపదే టీవీ 9 న్యూస్ ఛానల్ లో ప్రచారం చేయడం సరైన కాదన్నారు.తాను పాల్గొనలేదని ఖండిస్తున్న వార్తను కూడా వెంటనే టీవీ9 యాజమాన్యం ప్రసారం చేయాలని కోరారు.

# దళిత అధికారికి అవమానం!



**వికారాబాద్ జిల్లా,ఫిబ్రవరి 02( ప్రజాక్షేత్రం) :**

వికారాబాద్, ఎస్సీ రిజర్వేషన్ అసెంబ్లీ నియోజకవర్గం అయినా వికారాబాద్ లో ఓ దళిత అధికారికి అవమానం జరిగింది.ఈ నియోజకవర్గం నుండి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాన్ని శనివారం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. అయితే ఇక్కడ ఏర్పాటుచేసిన శిలాఫలకంపై విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ సంజీవ పేరును ముద్రించలేదు.దీంతో అతను దళిత వర్గానికి చెందిన అధికారి కాబట్టి, ఉన్నతాధికారులు కావాలనే ఆయన పేరును తొలగించినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై సదరు అధికారి కూడా మీడియా ముఖంగా తన ఆవేదనను వ్యక్తం చేశారు.శిలాఫలకాల ముద్రణకు ముందు జాబితాలో కంప్యూటర్ డిజైనింగ్ లోనూ ఆయన పేరు ఉన్నప్పటికీ, శిలాఫలకం పై మాత్రం ఎందుకు వేయలేదని పలువురు దళిత సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఉద్దేశ పూర్వకంగానే జరిగిందని విమర్శిస్తున్నారు. దీంతోపాటు ఆ శాఖలో దళితులపై గత కొన్ని రోజులుగా ఉన్నతాధికారులు వివక్షకు పాల్పడుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఉన్నటువంటి అంబేద్కర్ చిత్రపటాన్ని ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకువచ్చి వారం రోజుల క్రితమే తీసివేయించారని విశ్వసనీయ సమాచారం.ఈ పూర్వ రంగంలోనే డివిజనల్ ఇంజనీరు సంజీవ పేరును తొలగించారని చర్చినీయాంశం అయింది.దీనిపై వికారాబాద్ జిల్లాలోని వివిధ సంఘాల నాయకులతో పాటు,విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగులు, ఇతర శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరు వెంటనే డివిజనల్ ఇంజనీర్ సంజీవకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అంబేద్కర్ చిత్రపటాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. శని వారం డివిజనల్ ఇంజనీర్ కు జరిగిన అవమానంపై శాసనసభాపతి ప్రసా ద్‌కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు విద్యుత్ శాఖలోని దళిత ఉద్యో గ సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు.దీంతోపాటు ఆ శిలాఫల కాన్ని తొలగించి డీఈ పేరును జత చేసి తిరిగి ఏర్పాటు చేయాలని కాంట్రా క్టర్‌ను డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## నూతన చట్టాల ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందాలి:జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి,ఫిబ్రవరి 02 (ప్రజాక్షేత్రం):**

నూతన నేర న్యాయ చట్టాలపై పోలీసులు అవగాహన కలిగి బాధితులకు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు.ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు ఉన్నతాధికారులు, ఇతర సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ ఈపూరి రాములు చే అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన నూతన చట్టాల అమలులో వనపర్తి జిల్లా పోలీసు శాఖ సమర్థవంతంగా చట్టాలను అమలు పరుస్తోందని అన్నారు.కేసుల దర్యాప్తు,విచారణలో పాటించాల్సిన నూతన విధానాల ద్వారా సంపూర్ణ పరిజ్ఞానం పొంది బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. కొత్త చట్టాలపై ఉన్నతాధికారులు,పోలీసు స్టేషన్ల రైటర్లు,సీసీటీఎన్ఎస్ రైటర్లు,కోర్టు డ్యూటీ అధికారులు,రిసెప్షన్ సిబ్బంది కానిస్టేబుల్ లకు వారు అవగాహన కల్పించారు. అనంతరం లీగల్ అడ్వైజర్ ఈపూరి రాములు ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వరరావు డిసిఆర్బి డీఎస్పీ ఉమామహేశ్వర రావు సీఐ లు కృష్ణ రాంబాబు శివకుమార్ స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తిలో రోడ్ల విస్తరణ చేపట్టరా

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ మాజీ సభ్యులు షేక్ జహంగీర్

**వనపర్తి,ఫిబ్రవరి 02 (ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా వనపర్తి పట్టణం లో రోడ్ల విస్తరణ చేపట్టారా అంటూ బిఆర్ఎస్ నాయకులు,వక్ఫ్ ఆస్తుల కోఆర్డినేషన్ పరిరక్షణ కమిటీ మాజీ సభ్యులు షేక్ జహంగీర్ ఓ ప్రకటనలో ప్రశ్నించారు.రాష్ట్రంలో 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు వనపర్తిలో రోడ్ల విస్తరణపై నిమ్మకు నీరెత్తన్నట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. వనపర్తి నియోజకవర్గంలో సంవత్సరం కిందట ప్రజా కృతజ్ఞత సభ నిర్వహించి అభివృద్ధిని పరిగెత్తిస్తామని బూటకపు మాటలు చెప్పిన నాయకులు రోడ్ల విస్తరణకు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు .దిన దినాభివృద్ధితో అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లో విద్యా వ్యాపార రంగాలకు అభివృద్ధి చెందిన పట్టణంగా పేరుగాంచిందని తెలిపారు. దీనివలన వనపర్తి పట్టణానికి వలసలు అలాగే ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఇండ్లు నిర్మించుకొని దక్షిణ తెలంగాణలో అభివృద్ధి చెందిన పట్టణాలలో ఒకటిగా దూసుకెళ్తోందని,రేపు రాబోయే రోజులలో వనపర్తిలో ఇంకా జనాభా పెరిగి ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఏర్పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉదయం సాయంత్రం కర్నూలు రోడ్డు, కొత్త కోట రోడ్డు ట్రాఫిక్ తో కీటకిటలాడుతున్నాయని ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి అంగవైకల్యానికి గురి కావడం అలాగే ప్రమాదాలలో చనిపోవడం కూడా జరుగుతుందని చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే నిరంజన్ రెడ్డి రోడ్ల విస్తరణపై ప్రత్యేక చొరవ చూపి వనపర్తి పట్టణం రేపు రాబోయే రోజులలో ఒక అద్భుత పట్టణంగా తీర్చిదిద్దాలనే ఆకాంక్షతో ప్రజల చిరకాల కోరిక అయిన రోడ్ల విస్తరణను రాబోయే భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని అప్పట్లో



ప్రారంభించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్ అండ్ బి నుండి అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రూ.60 కోట్లు రోడ్ల విస్తరణ కొరకు మంజూరు చేశారని గుర్తు చేశారు.అలాగే అప్పటి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ హయాంలో బాలానగర్ నుండి మొదలు పెడితే గాంధీచౌక్ వరకు, అలాగే చిట్యాల రోడ్డు అంబేద్కర్ చౌక్ నుండి రాజీవ్ చౌరస్తా వరకు మున్సిపాలిటీ నుండి డ్రైనేజీలకు 10 కోట్లు, సెంట్రల్ లైటింగ్ ఇతర మౌలిక వసతుల కల్పన కొరకు మొత్తం 60 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజల చిరకాల ఆకాంక్షను వనపర్తి పట్టణ ప్రజల సౌకర్యాన్ని గుర్తించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.ఈ ప్రభుత్వం రోడ్ల విస్తరణ పై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో చైతన్యవంతమైన వనపర్తి ప్రజలు అభివృద్ధిని ఆకాంక్షిస్తారని అలాగే అభివృద్ధిని కొత్త తరాన్ని స్వాగతిస్తారని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం నిరంజన్ రెడ్డిని విమర్శించడం బిఆర్ఎస్ పార్టీపై లేనిపోని మాటలు చెప్పడం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు.గతంలో వనపర్తిని ఎమ్మెల్యేలుగా పని చేసిన నాయకులందరూ కూడా పార్టీ పెద్దలతో సత్సంబంధాలను పెట్టుకొని వనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి తమ వంతు కృషి చేశారని గతంలో మంత్రిగా పనిచేసిన నిరంజన్ రెడ్డి కెసిఆర్ కు సన్నిహితంగా ఉండడం వల్ల వనపర్తి పట్టణ ప్రజల అభివృద్ధి ఆకాంక్షను నెరవేర్చగలిగారని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేగా గెలిచి వనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన నిరంజన్ రెడ్డి అభివృద్ధిలో తనకంటూ ఒక మార్పును వనపర్తి చరిత్ర గురించి ఎవరైనా మాట్లాడితే నిరంజన్ రెడ్డి కంటే ముందు నిరంజన్ రెడ్డి కంటే తర్వాత వనపర్తి నియోజకవర్గం ఎలా ఉంది అనే ఒక బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నారన్నారు .ప్రభుత్వం వెంటనే స్పందించి ఎమ్మెల్యే రోడ్ల విస్తరణపై పనులను ప్రారంభించాలని వనపర్తి పట్టణ ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# వాసుపల్లి కార్యాలయంలో సందడే సందడి

**విశాఖపట్నం,ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):**

దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఆయా కార్యాలయాల్లో ఆదివారం ఉదయం ఘనంగా జరిగాయి. ఆశీల్లమెట్ట కార్యాలయం వద్ద 29, 30, 31 33, 39, 42, వార్డుల అధ్యక్షులు పీతల వాసు,దశమంతల మాణిక్యాలరావు,దొడ్డి బాపు ఆనంద్,ముక్తా బత్తుల రమేష్, ముజీబ్ ఖాన్,బీశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో వాసుపల్లికి పూల హారతితో ఘనస్వాగతం పలికారు.ముందుగా గజమాలతో సత్కరించి 61 కేజీల భారీ కేక్ కటింగ్ చేసి వాసుపల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు ముక్తకంఠంతో తెలిపారు.అనంతరం సర్వమత పెద్దలు హాజరై ప్రార్థనలు చేసి వాసుపల్లి కి ఆశీర్వచనాలు అందజేశారు.అమ్మ బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరు వార్డుల అధ్యక్షుల సారధ్యం లో రక్తదాన శిబిరం నిర్వహించారు.104 కార్యాలయంలో ఏర్పాటు చేసినా రక్తదాన శిబిరంలో అభిమానులు,యువత తో కలిసి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కూడా రక్తదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భవిష్యత్తులో వాసుపల్లి గణేష్ కుమార్ ఉన్నత పదవులు అధిరోహించి మరింత మందికి సేవలు అందించాలని ఆకాంక్షించారు.20 ఏళ్లుగా పరోక్షంగా రాజకీయాల్లో ఉంటూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా దక్షిణ నియోజకవర్గ ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు అందించిన సేవలు గుర్తు చేసుకున్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ పెద్దలకు,నాయకులకు కార్యకర్తలకు



అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో ప్రేమ కురిపించిన ప్రతి ఒక్కరికి ఊపిరి ఉన్నంతవరకు సాయం మందిస్తానని వెల్లడించారు. నూతనంగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఏపీకి అన్యాయం చేశారని మండిపడ్డారు. ఇటీవల విడుదల చేసిన స్టీల్ ప్లాంట్ నిధులు కేవలం అప్పులు తీర్చడానికి మాత్రమే సరిపోయినప్పటికీ,ఏపిలో కూటమి నేతలు మాత్రం సమస్య అంతా తీరిపోయినట్టు భజనలు చేయడం విడ్డూరమన్నారు. అదే మాదిరిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా తూతూ మంత్రంగా చేతులు దులుపుకున్నప్పటికి చంద్రబాబు, పవన్‌ల భజన బృందం బడ్జెట్ అద్భుతంగా ఉన్నట్లు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు.ప్రజలు అంత గమనిస్తున్నారని, భవిష్యత్తులో మళ్లీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. వాసుపల్లి గణేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైసిపి నాయకులు కొండా రాజీవ్ గాంధీ,మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, మూగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లి గాడిద గుడ్డునే తీసుకొచ్చిన బీజేపీ ఎంపీలు

- కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం.
- విభజన హామీల ప్రస్తావన లేదు.
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిపాలలో ఇచ్చిన హామీలు అన్నీ పూర్తిచేసింది.
- మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్ వెల్లడి.



**బషీరాబాద్ ఫిబ్రవరి 2(ప్రజాక్షేత్రం):**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ లో మళ్లీ తెలంగాణకు గాడిద గుడ్డే అని బషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్, దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది బిజెపి ఎంపీలను ఓట్లు వేసి గెలిపిస్తే తెలంగాణకు తెచ్చింది గుండు సున్నానే అని విమర్శించారు. కాగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇయ్యలేదు అని ఆక్షేపించారు. ఐటిఐఆర్ మీద నోరు మెదపలేదు, ఐఐఎంలు సున్నా,బయ్యారం స్టీల్ ప్లాంట్ గాలికే వదిలేశారని అన్నారు.కొత్త ఎయిర్ పోర్టు సున్నా,ఆదిలాబాద్ సిమెంట్ ప్లాంట్ పునరుద్ధరణ గోవిందా,నిజామాబాద్ పసుపు బోర్డుకు నిధులు సున్నా.. కనీసం బడ్జెట్లో తెలంగాణ అన్న పదమే లేదు అని పేర్కొన్నారు. ఓట్లు దండుకునే బిజెపి నాయకులు అభివృద్ధిని గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చి, మాట నిలబెట్టుకున్నామని అభివర్ణించారు. ఈ మేరకు గత పది సంవత్సరాల నుంచి గాడిద తోకను చప్పరిస్తున్న తెలంగాణ బిజెపి ఎంపీలు ఆపై తెలంగాణకు గాలి మాటల వాగ్దానాలు చేశారని వెల్లడించారు.

# సారీ ఫంక్షన్‌లో పాల్గొన్న వేణు రెడ్డి రాజు

**చౌటుప్పల్,ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):**

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 03(మూడవ) వార్డులో రమణగోని శంకర్ కూతురి సారి ఫంక్షన్ లో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ గౌరవ శ్రీ వెన్ రెడ్డి రాజు పాల్గొని ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో వార్డు. అధ్యక్షులు ఎర్రగొని లింగస్వామి యాదవ్, బండ మీది ఎల్లప్ప,మాందూరి సురేష్,ఎర్రగొని మల్లేష్, బతరాజు దశరథ తదితరులు పాల్గొన్నారు.




## విశాఖలో ఘనంగా ప్రముఖ సంస్కృతిక సంస్థ కళా వేదిక 30 వ వార్షికోత్సవ వేడుకలు



**విశాఖపట్నం,ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):**

వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా పలువురు మీడియా జర్నలిస్టులకు, స్కేటింగ్ క్రీడాకారులను ఘనంగా సత్కరించారు.కళావేదిక గౌరవాధ్యక్షుడు కమల్ బైడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ఆచార్య జీ నాగేశ్వర రావు ముఖ్య అతిధిగా,లెండి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కే శివరామ కృష్ణ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు నందూరి రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ముప్పై ఏళ్లుగా అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించామని,అనేకమంది కళాకారులకు అండగా నిలిచామని తెలిపారు.వార్షికోత్సవాల్లో భాగంగా జర్నలిస్టులను,తమిళనాడు లో నిర్వహించిన 62 వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొన్న క్రీడాకారులను సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని దశలవారీగా విశాఖలో మరింతమంది కళాకారులను,జర్నలిస్టులను సత్కరిస్తామని తెలిపారు. ఆచార్య జీ నాగేశ్వర రావు మాట్లాడుతూ చిన్నారులు తమకు వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చిన్నారుల్లో ప్రతిభను గుర్తించి సమాజంలో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని తల్లితండ్రులకు సూచించారు.విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని చిన్నతనంనుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని కోరారు. గౌరవాధ్యక్షుడు కమల్ బైడ్ మాట్లాడుతూ కళావేదిక ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.అనంతరం సీనియర్ జర్నలిస్టులు కేవీ శర్మ,చిన్ని కృష్ణ,ఆర్ నాగరాజు పట్నాయక్,ఎల్లేశ్వర రావు,సీహెచ్‌వీఎస్ రామకృష్ణ,వీఎస్ జగన్మోహన్, పైలా దివాకర్,వెంపటి రాజు,వీ వెంకట్,ఆర్ రాజేష్,ఎన్ రమేష్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు.చివరిగా స్కేటింగ్ క్రీడాకారులను,కోచ్‌లను కూడా సన్మానించి పతకాలు ,ప్రశంసా పత్రాలు బహుకరించారు.కళావేదిక సెక్రెటరీ డాక్టర్ బీ రజని వ్యాఖ్యానం ఆద్యంతం ఆహుతులను అలరించింది.ఈ కార్యక్రమంలో కళావేదిక సంయుక్త కార్యదర్శి పీ ఆర్ ఎన్ వెంకట ప్రభు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.చివరిగా అతిథులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు బహుకరించారు.ఈ సందర్భంగా తమకు జరిపిన సత్కారంపై జర్నలిస్టుల తరపున నాగరాజు పట్నాయక్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.ఆర్ ఎస్ ఎస్ డైరెక్షన్లో అంబానీ,ఆదాని తయారుచేసిన ఈ బడ్జెట్ కార్పోరేట్లకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగిస్వామి విమర్శించారు.గత బడ్జెట్ తో పోలిస్తే ఈసారి సామాజిక న్యాయం గ్రామీణ అభివృద్ధి ఉపాధి హామీకి నిధులు కేటాయించలేదని విమర్శించారు.అదే బీహార్ ఢిల్లీలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆ రాష్ట్రాలకు నిధుల వర్షం కురిపించారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి,సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కమిటీ సభ్యులు బూడిదే మణమ్మ పాల్గొన్నారు.

**వలిగొండ,ఫిబ్రవరి 02 (ప్రజాక్షేత్రం):**

# మద్యం మత్తు వీడుదాం ఆదర్శంగా బ్రతుకుదాం


- గట్టెపల్లి యువతను అభినందించిన, జిల్లా దిశా కమిటీ సభ్యులు "డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి".



వికారాబాద్ జిల్లా,ఫిబ్రవరి 02 (ప్రజాక్షేత్రం):

వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని గట్టెపల్లి గ్రామంలో గత 2 సంవత్సరాలుగా మద్యపాన నిషేధంతో ఉన్నందున ఆ గ్రామాన్ని సందర్శించిన జిల్లా దిశా కమిటీ మెంబర్ "డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి"గ్రామంలోని యువతను అభినందిస్తూ ఈ మంచి కార్యానికి నాంది పలికిన వారికి శాలువాలతో సన్మానించారు.ఈకార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడుతూ వలస పని వాళ్లకి కూలి పని లేక,యువత మద్యానికి బానిసై రాష్ గా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని,ఈ రెండు సంఘటనలను ఆధారంగా గ్రామ సెక్రెటరీ, గ్రామ పెద్దలు మరియు యువత అందరూ కలిసి గ్రామంలో మద్యం నిలిపివేయాలని తీర్మానం చేయడం జరిగింది.ఈ తీర్మానానికి విరుద్ధంగా ఎవరైనా మద్యం అమ్మినచో వారికి రూ.25 వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.ఈ తీర్మానానికి కట్టుబడి గ్రామంలో మూడు నెలల వరకు మద్యం మద్యం విక్రయం జరగలేదని.మళ్లీ మూడు నెలల తర్వాత మద్యం అమ్మడం మొదలు కావడంతో ఆ గ్రామంలోని యువత కొంతమంది వరకు చర్చించుకుని పోలీస్ స్టేషన్ వెళ్లి ఎస్ఐ సత్యనారాయణకి రిప్రజెంటేషన్ ఇవ్వగా ఆయన మద్యం అమ్మే దుకాణంపై దౌర్జన్యం చేయడం,మద్యం తీసుకునే వారిపై గొడవ చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు.ఇదే విధంగా ఎమ్మార్వో,కలెక్టర్ కి ఎక్సైజ్ ఆఫీసర్ సీఐ జిలాని మేడం కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.సీఐ జిల్లాని మేడం రీ ప్రజెంటేషన్ కి గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన టార్గెట్ ని రీచ్ కావడం లేదని చెప్పడం జరిగింది. 2022వ సంవత్సరంలో గ్రామ పెద్దలు అయినటువంటి పెంటయ్య గారు,ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ ,అశోక్,నరసింహులు యువత అందరూ కలిసి రెండు సంవత్సరాల వరకు ఘట్టే పల్లి గ్రామంలో మద్యపానం విక్రయం,మద్యపానం తీసుకోకుండా గ్రామంలో తీర్మానం చేయడం జరిగింది.తదుపరి దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుందని తెలిపారు.మద్యానికి ఎక్కువ శాతం యువత బానిసై అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన తెలిపారు.ప్రభుత్వ విధానాల పైన ప్రజలు చైతన్యవంతులై ప్రశ్నించాలని,అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన అవసరం ఉందన్నారు.గట్టెపల్లి గ్రామంలో యువత మధ్యాన్ని నిషేదించడం చాలా మంచి కార్యక్రమమని,ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం వల్ల యువత దేశానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని తెలిపారు.ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో కూడా ఇదే కార్యక్రమాన్ని యువత నిర్వహించడం వల్ల చాలా గ్రామాల్లో మార్పు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి గారు మోహన్ రెడ్డి,యాదగిరి,సుధాకర్ ఆచారి,విజయలక్ష్మి, రామచంద్రయ్య,రాహుల్,సందీప్ పాల్గొన్నారు.

## తోగర్‌పల్లిలో ప్రారంభమైన సప్తముఖి పోచమ్మ దేవి ఉత్సవాలు



కొండాపూర్,ఫిబ్రవరి 02 (ప్రజాక్షేత్రం):

మండలంలోని తోగర్ పల్లి గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీ సప్తముఖి పోచమ్మ దేవీ దశమ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గురు ప్రార్ధన, అఖండ దీపారాధన, అమ్మవారికి పంచామృతాలతో,సుగంధ ద్రవ్యాలతో,శ్రీ సూక్త,పురుష సూక్త, రుద్ర నమక,చమకలతో అభిషేకం నిర్వహించారు.3 వ తేదిన గురు ప్రార్ధన,గోపూజ, వరుణ యానము,కలశ స్థాపన,నవ చండీ పారాయణం,4 వ తేదిన స్థాపిత మంటప పూజలు, మంటప దేవతా హెూమాలు, రుద్ర హెూమం,బలి ప్రధానం, మహపూర్ణహుతి తో పాటు బోనాలు తీసి ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ధర్మకర్త ప్రసాద్ గౌడ్ తెలిపారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి..!

- బంటారం మండల కేంద్రంలో ఘటన.



బంట్వారం ఫిబ్రవరి 2(ప్రజాక్షేత్రం)

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన బంట్వారం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీశైలం యాదవ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బంట్వరం గ్రామానికి చెందిన చాకలి కిష్టప్ప(65) పొలంలో పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో నర్సింలు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం పైన అతి వేగంగా వచ్చి ఢీకొట్టడం ద్వారా కిష్టప్ప తలకి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు గమనించి వెంటనే హాస్పిటల్ కి హాస్పిటల్ కి తరలించే క్రమంలో, మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు ఎస్సై శ్రీశైలం వెల్లడించారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ వ్యతిరేకిస్తూ బడ్జెట్ కాపీలను దగ్గం చేసిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య



గట్టుపల్,ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం)

కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచిన బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం విమర్శించారు. ఆదివారం రోజున గట్టుప్పల్ మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ బడ్జెట్ కాపీల్ని దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన రూ.63 వేల కోట్లు మాత్రమే ఉన్నది.ఇంకా అదనంగా పెంచలేదు సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయల ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు.అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారు అందుకని పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలి అనేకసార్లు సూచించాము కానీ ఆ ప్రస్తావనే తేలేదు.అంటే ఈ బడ్జెట్ ద్వారా ఉపాధి హామీ రంగాన్ని ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమైతుంది భవిష్యత్తులో రద్దు చేయబోయే ప్రమాదం కూడా ఉందని అర్థం అవుతున్నది. రైతుల సమస్యల పైన, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా.. రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారు. అయినా ప్రధాని ఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్ర, అని అర్థమైతుంది. అంతేకాదు హైదరాబాదు నుండి విజయవాడ వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగైదు గంటల సమయం పడుతుంది. అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలని తెలుగు ప్రజలు కొట్లాడుతున్నా.. ఆ ఊసే బడ్జెట్ లో ఎత్తలేదు. మరి బిజెపి ఎంపీ ఏమి చేస్తున్నారో..! ఆత్మ విమర్శ చేసుకోవాలి. మరి ఇది పేదల బడ్జెట్ ఎట్లా అవుతుంది ? అని ప్రధాన మంత్రి నిర్మల సీతారామన్ ప్రశ్నిస్తున్నాం, అడుగుతున్నాం.ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్ లా ఉంది.విద్యా వైద్యాన్ని విస్మరించారు. బీహార్ కు సంబంధించిన బడ్జెట్ లాగా ఉంది. ఎందుకంటే బీహార్ ఆంధ్రప్రదేశ్ మద్దతోనే నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. కనుక ఈ బడ్జెట్ బిజెపి రాజకీయ ప్రయోజన, కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు ఈ బడ్జెట్ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు కర్నాటి వెంకటేశం, పసుపుల చెన్నయ్య కర్నాటి యాదయ్య, ఏడుకొండలు, నవీను దుబ్బాక, శంకర్ మంగ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిగుడంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన



నాంపల్లి,ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):

నాంపల్లి మండలం ఉప్పరగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి ముందర ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేశారు. భక్తులందరూ పూజలు చేసి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, కర్నాటి విద్యాసాగర్,జిల్లా నాయకులు ఏ రెడ్ల రఘుపతి రెడ్డి,మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య,పేదిరెడ్డి సంజీవరెడ్డి రాజు,పానుగంటి వెంకన్న గౌడ్,మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, గాదేపాక నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి, విద్యారంగానికి మొండిచేయి

- పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా బిజెపి బడ్జెట్.



కొండాపూర్,ఫిబ్రవరి 03 (ప్రజాక్షేత్రం):

రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను లాక్కునే చర్యలు బడ్జెట్ లో పెట్టిన బిజెపి కార్పొరేటీ కర ణ ప్రైవేటికరణ కోసం బాట లు వేస్తున్న బిజెపి ఆర్ ఎస్ఎస్ వ్యూహాలు విద్యలో అమలుకు బిజెపి చర్య లు.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దేశ విద్యారంగా నికి, తెలంగాణ రాష్ట్రనికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. విద్యను మరింత కార్పొరేట్, ప్రైవేటీకరణకు దగ్గర చేస్తున్న విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది.గతం కంటే విద్యారంగానికి బడ్జెట్లో నామమాత్రంగా 0.2% మాత్రమే పెరిగింది 12467.39 కోట్ల నుండి 12500 మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయి. ఈ నిధులు విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవు. ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రగా ఉంది ఈ నేపథ్యంలో పాఠశాల విద్యకు 73008 కోట్ల నుండి 78572 కోట్లకు నిధులు కేటాయించారు. 500 కోట్లు మాత్రమే పెంచారు ఇలా బడ్జెట్ లో పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందన్నారు.ఉన్నత విద్య కోసం నామమాత్రంగానే 2025-2026 బడ్జెట్ కనిపిస్తుంది రూ 47619.77 కోట్ల నుండి రూ 50077.95 కోట్లకు కేవలం 5% మాత్రమే పెరుగుదల చూడవచ్చు కావున విద్యారంగానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు గౌరవ రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

# చెరువులో దూకి మహిళ ఆత్మహత్య



మాక్లూర్,ఫిబ్రవరి 02( ప్రజాక్షేత్రం )

మహిళ మనస్థాపం చెంది చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మాక్లూర్ పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.చిక్లీ గ్రామానికి చెందిన ముక్కల లలిత 30స " అదే గ్రామానికి చెందిన వెంకట్ అనే వ్యక్తితో కలిసి జీవి స్తుంది. వీరిద్దరి మధ్య గొడవ కారణంగా ముక్కల లలిత ఆదివారం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతు రాలి తల్లి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ట్లు స్థానిక ఎస్.ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



వలిగొండ,ఫిబ్రవరి 02 (ప్రజాక్షేత్రం):

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కుంభం పౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి ఫినిక్స్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరములో 900 మంది కంటి పరీక్షలు చేయించు కున్నారు.వారిలో 243 మందిని కంటి ఆసుపత్రి కొరకు హైదరాబాదులోని శంకర్ కంటి ఆసుపత్రికి పంపించి నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభ మనిల్ కుమార్ రెడ్డి,కుంభం కీర్తి రెడ్డి,కుంభం శ్రీరామ్ రెడ్డి,వైద్యులు పాల్గొన్నారు.



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసినందుకు పిసిసి అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్‌గౌడ్ మరియు ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ శ్రీ రోహిన్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు ట్యాంక్ బ్యాండ్ పై అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ తక్షణమే వారి మంత్రి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

హైదరబాద్,ఫిబ్రవరి 02(ప్రజాక్షేత్రం):

## అనుమతులు లేకుండా ధర్నాలు,ర్యాలీలు చేస్తే కఠిన చర్యలు:జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి,ఫిబ్రవరి 02 (ప్రజాక్షేత్రం):

వనపర్తి జిల్లాలో ఫిబ్రవరి 01 నుంచి నెల రోజులపాటు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని అందుకు భిన్నంగా ధర్నాలు, ర్యాలీలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సమావేశాలు జన సమూహం ఏర్పాటు చేయడం నిషిద్ధమని తెలిపారు. సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలను ట్రోల్ చేస్తూ కుల మతాల మధ్య చిచ్చుపెట్టే అంశాలను వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. సభలు, సమావేశాలు ఇతరత్రా కార్యక్రమాలు తప్పని పరిస్థితుల్లో జరపాల్సి వస్తే ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు.